రీజినల్ సైన్స్ సెంటర్ అభివృద్ధికి కృషి

- అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, సెప్టెంబర్ 19 : రీజినల్ సైన్స్ సెంటర్‌లో ఆధునిక వనరుల కల్పన, అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌ను పరిశీలించారు. సెంటర్‌లోని ఎస్సీ, ఎస్టీ సెల్, ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, ల్యాబ్, ప్రదర్శన యంత్రాలు, సైన్స్ పరికరాలకు సంబంధించిన భవనాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఉన్న ల్యాబ్‌లు, వనరులు, ఇంకా సైన్స్ సెంటర్‌కు కావాల్సిన ఆధునిక సైన్స్ వనరుల గురించి, కుడా ఆధ్వర్యంలో మరమ్మతుల కోసం రూ. 4కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే, కలెక్టర్‌కు నిర్వాహకులు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్ ఇది అని, సెంటర్‌లో భవనాల మరమ్మతులతో పాటు ఆధునిక సైన్స్ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సెల్ భవనం చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు హద్దులను ఏర్పాటు చేయాలని సూచించారు. సెంటర్‌లో అత్యవసర పనులు జనవరిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆధునిక వనరులను సమకూర్చితే మరింత మందికి ప్ర యోజనం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రటరీ సుంకె రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ మారుపాక నగేశ్, ఆ ర్డీవో వెంకటేశ్, ప్రాజెక్టు ఆఫీసర్లు రామకృష్ణ, సాంబశివారెడ్డి, సెంటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రాకేశ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీశ్ రెడ్డి, కుడా ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.

హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య

భూముల ఆక్రమణలపై సర్వే చేయండి..

గ్రేటర్ పరిధిలో నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలను గుర్తించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, రెవెన్యూ, మున్సిపల్, సాగునీటి పారుదల, కుడా, టౌన్ ప్లానింగ్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలాలు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నగరంలో నాలాల అభివృద్ధి, విస్తరణకు ప్రణాళికల రూపకల్పన చేయడానికి సర్వే నిర్వహించాలన్నారు. వీటికి సంబంధించి ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేయించాలని, చెరువులు, కుంటల ఆక్రమణలు ఏమేరకు జరిగిందనే వివరాల నివేదికను అధికారులు అందజేయాలని, నాలాల ఆక్రమణలను ఎట్టి పరిస్థితిల్లోనూ ఉపేక్షించవద్దని, ఆక్రమణలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేవ్, తహసీల్దార్లు బావ్‌సింగ్, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో ఎలాంటి కబ్జాలు లేవు : ఎమ్మెల్యే

నయీంనగర్ : గడిచిన తొమ్మిది నెలలుగా నగరంలో ఎటువంటి కబ్జాలు లేవని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ అన్నారు. గురువారం 57వ డివిజన్ గాంధీ నగర్‌లో రూ.40లక్షలతో అంతర్గత రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని డివిజన్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలో దాదాపు ముంపు లేకుండా ఉన్నప్పటికీ అత్యవసర నిధుల కింద గోకుల్‌నగర్ జంక్షన్ నుంచి కేయూ రోడ్డు వరకు అభివృద్ధి పనుల కోసం రూ.కోటి మంజూరు చేశామని గుర్తు చేశారు. ఈ నిధులతో సైడ్ డ్రైన్ పనులు ప్రారంభిస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వాన్ని ఒప్పించి నయీంనగర్ బ్రిడ్జి, కాళోజీ కళాక్షేత్రం పనులను పూర్తి చేశానని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న మక్కజొన్న చేను

అడవి పందుల దాడిలో మక్కజొన్న పంట ధ్వంసం

శాయంపేట, సెప్టెంబర్ 19 : మండలంలోని మైలారం గ్రామంలో రైతు భూతం తిరుపతి మూడెకరాల్లో మక్కజొన్న పంట సాగు చేశాడు. అయితే అడవి పందులు రెండు రోజులుగా మక్కజొన్న పంటను ధ్వంసం చేసినట్లు బాధిత రైతు వాపోయాడు. పందుల నుంచి రైతులను రక్షించాలని, దెబ్బతిన్న మక్కజొన్న పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

'స్పోర్ట్స్ హాస్టల్‌లో రెజ్లింగ్ క్రీడను ప్రారంభించండి'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : హనుమకొండలోని ప్రాంతీయ క్రీడా వసతి గృహంలో రెజ్లింగ్ క్రీడను సత్వరమే ప్రారంభించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డిని తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం కోరారు. గురువారం హైదరాబాద్‌లో చైర్మన్‌ను కలిసి వివరించారు. ప్రాంతీయ క్రీడావసతి గృహంలో రెజ్లింగ్ క్రీడాంశానికి సంబంధించి ఎంపికలు పూర్తయ్యాయని, వివిధ జిల్లాల క్రీడాకారులకు విద్యాభ్యాసానికి సంబంధించిన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని చెపారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT WARANGAL

G.O.P.NO. 3 OF 2024

Alimi Rakesh, S/o Madhu, aged 23 years, Occu: Nil, R/o H.No.1-112, Gadepalli Village, Sangem Mandal, Warangal Dist., ...Infirm

Between:-

Alimi Madhu ...Petitioner

And

Whom so ever it may concern ...Respondent

To

The Manager, Indian Oversis Bank, Hanamkonda.

PUBLIC NOTICE

It is hereby informed that the above named petitioner filed the above G.O.P., to appoint the petitioner herein as guardian to Alimi Rakesh, S/o Madhu. If anybody have any objection in appointing the petitioner as guardian to Alimi Rakesh, S/o Madhu they can file their objections before the Principal District Judge at Warangal on 01-10-2024 at 10.30 a.m., If no objections are received the Court grant the relief as prayed for in the suit.

// BY ORDER OF THE COURT //

Sd/- **M. VASANTH KUMAR**

Advocate - Hanamkonda

Balaji Institute of Education

Approved by NCTE & Affiliated to KU, Warangal

Laknepally, Maheshwaram, NARSAMPET, Warangal Dist.

ADMISSION NOTIFICATION - 2024-25

B.Ed - "B" CATEGORY SEATS

Applications are invited from eligible candidates for admission into the B.Ed. Course under category - B Seats as follows:

Course: B.Ed. Intake: 50 'B'Category Seats: 12

Application form can be obtained from the College Office or download from the college website www.mcedn.org. Filled in applications along with relevant certificates shall be submitted in the college office on or before 30.09.2024 by 4pm. Appl. Fee is Rs.50/- Eligibility and admissions will be as per the guidelines of Govt. of Telangana and Competent Authority.

Chairman-Dr. A. Rajendra Prasad Reddy

'నిర్మాణాత్మక ఆలోచనా విధానం ఉండాలి'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : నిర్మాణాత్మక ఆలోచన విధానం కలిగి ఉండాలని కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం (సెప్టెంబర్ 25వ తేదీన) సందర్భంగా ప్రిన్సిపాల్ కే భిక్షాలు అధ్యక్షతన గురువారం నిర్వహించిన ఇంజనీర్స్ డే సంబురాలు, విస్తృత ఉపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా వస్తున్న మార్పులను ఇప్పటి నుంచే అవపోసన చేసుకోవాలని, పరిశోధనా ఫలితాలు సామాన్యులకు అందాలన్నారు. నిట్ ప్రొఫెసర్ సురేశ్‌బాబు 'సైబర్ సెక్యూరిటీ ఇన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' అనే అంశంపై మాట్లాడుతూ.. టెక్నాలజీలో వస్తున్న 5వ జనరేషన్ విప్లవంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విస్తృత పరిణామం చెందుతుందన్నారు. భద్రత, గోప్యత ముఖ్య అంశాలుగా ఉండాలని, మల్టీ డిసిప్లిన్ అప్రోచ్ అవసరమని, డ్రైవర్ రహిత కార్లు వస్తున్న నేపథ్యంలో ఇంజనీరింగ్ విద్యను చాలా ఫ్యాషన్‌తో పూర్తి చేయాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

మా భూమికి రక్షణ కల్పించండి

- జన్ను అనిల్ బెదిరిస్తున్నాడు
- సీపీకి బాధితుల వేడుకోలు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : కష్టపడి ఇల్లు కట్టుకుంటే జన్ను అనిల్, అతడి సోదరి జన్ను కుసుమ బెదిరిస్తున్నారని, వారి నుంచి తమ ఇంటికి రక్షణ కల్పించాలని దేశాయిపేట లోని నజ్రత్‌పురకు చెందిన మహ్మద్ పాషా, సమీనా దంపతులు సీపీ అంబర్ కిశోర్ ఝాను వేడుకున్నారు. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో వారు మాట్లాడుతూ.. ఎనుమాముల వినాయక కాలనీలోని సర్వే నంబర్ 253/ఏలో 153 గజాల స్థలాన్ని 2022లో సయ్యద్‌ఖాజా పాషా నుంచి కొనుగోలు చేసి 15 రోజుల క్రితం ఇల్లు నిర్మిస్తుండగా జన్ను కుసుమ వెంటనే నిలిపివేయాలని మేస్త్రీలు, కార్మికులను బెదిరించాడని తెలిపారు. ఫోన్‌లో జన్ను అనిల్ మహ్మద్ పాషాను నానా బూతులు తిడుతూ ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానని బెదరించినట్లు వాపోయారు. అనిల్ గతంలోనూ కబ్జాకు పాల్పడగా 2023లో అప్పటి సీపీ ఏవీ రంగనాథ్ పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారని, అయినా తన తీరు మార్చుకోకుండా బెదిరిస్తున్నారని చెప్పారు. విచారణ చేసి తనకు న్యాయం చేయాలని సీపీని వేడుకున్నారు.

సమాధుల గడ్డ కూల్చివేత

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : కబ్జా చేసేందుకు కొంతమంది వ్యక్తులు సమాధులనూ వదలడం లేదు. పెద్దమ్మగడ్డ ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలోని సమాధుల గడ్డను కొందరు గురువారం కూలివేశారు. ప్రహరీతో పాటు సమాధులను కూల్చివేస్తుండడంతో విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడికి వెళ్లి గొడవకు దిగారు. ఈ స్థలం తమదంటూ ఎక్స్‌కవేటర్లతో సమాధులను కూల్చివేస్తుండడంతో అడ్డుకున్నారు. కోర్టులో కేసు ఉండగా ఎలా కూల్చివేస్తారని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మట్టెవాడ పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. కొందరు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సహాయంతో కబ్జా చేస్తున్నారని స్థానికుడు కంజర్ల మనోజ్‌కుమార్ మండిపడ్డారు.

పెద్దమ్మగడ్డ సమీపంలోని సమాధులగడ్డను కూల్చివేస్తున్న దృశ్యం

యువత భక్తి మార్గంలో నడవడం అభినందనీయం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

కాజీపేట, సెప్టెంబర్ 19 : యువత భక్తి మార్గం, సన్మార్గంలో నడవడం అభినందనీయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట బాపూజీనగర్‌లో హమారా హిందుస్తాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొన్నారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సంస్కృతీసంప్రదాయాలను పాటిస్తే భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎగుతారన్నారు. కాలుష్యాన్ని నివారించే విధంగా భారీ మట్టి వినాయకున్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కడిపికొండ సమీపంలోని నాగుల్ చెరువులో గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, తేలు సారంగపాణి, సోనీ, హుస్సేన్, అజ్జల్, సర్వర్, బస్వ యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనుకరాజు, మహమూద్, నరేశ్, మల్లి కార్జున్, రాబర్ట్, కొండ్ర శంకర్, సిద్ధు, కమిటీ సభ్యులు నార్లగిరి వినయ్, వెంకటేశ్, గరిగ శివ, అరవింద్, లవన్, సంజయ్, గణేశ్ పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో గణనాథుని వద్ద పూజలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

ప్రయాణికురాలి బ్యాగ్ చోరీ

కాజీపేట, సెప్టెంబర్ 19 : కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఓ యువతికి చెందిన బ్యాగు చోరీకి గురైన ఘటన గురువారం జరిగింది. తోటి ప్రయాణికులు, రైల్వే సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ యువతి ఖమ్మంకు ఇంటర్ సిటీ రైలులో వెళ్లేందుకు ప్లాట్‌ఫారంపై ఉన్న వెయిటింగ్ హాల్‌లో కూర్చున్నట్లు తెలిపారు. బ్యాగును అక్కడే పెట్టి వాష్ రూంకు వెళ్లిందన్నారు. తిరిగి బయటికి వచ్చే సరికి బ్యాగు కనిపించలేదు. బ్యాగులో ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు ఉన్నాయంటూ రైల్వే అధికారులను తెలుపగా, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది బాధితురాలిని తీసుకుని ప్లాట్‌ఫారంపై వెతికారు. అనంతరం బాధితురాలు తన బ్యాగ్ చోరీకి గురైనట్లు జీఆర్పీ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

సమస్యల పరిష్కారానికే వినియోగదారుల సదస్సు

టీజీఎన్పీడీసీఎల్ వరంగల్ చైర్మన్ వేణుగోపాలచారి

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19 : విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేసినట్లు టీజీఎన్పీడీసీఎల్ వరంగల్ చైర్మన్ వేణుగోపాలచారి అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూరు సబ్‌స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీమదేవరపల్లి సబ్‌డివిజన్ పరిధిలో 6 ఫిర్యాదుల వచ్చాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈలు సామ్యానాయక్, ఏడీ రాజు, ముల్కనూరు, కొత్తకొండ, వేలేరు ఏఈలు లక్ష్మణ్‌నాయక్, శిరీష్, కుమార స్వామి, ఏఏవో శ్రీలత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్పీడీసీఎల్ వరంగల్ చైర్మన్ వేణుగోపాలచారి

ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం సందర్శన

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 19 : ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘ కార్యాలయాన్ని గురువారం ఎస్‌బీఐ వరంగల్ రీజియన్ డిప్యూటీ మేనేజర్ గన్‌శ్యాం సోలంకి సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతుల సంక్షేమ కార్యక్రమాలను అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వివరించారు. అనంతరం ఇంట్రస్ట్ సబ్‌వెన్షన్‌పై ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏజీఎం విష్ణువర్ధన్, ముల్కనూరు చీఫ్ మేనేజర్ నాగరాజు, సొసైటీ జీఎం మారుపాటి రాంరెడ్డి, సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం పాల్గొన్నారు.

ముల్కనూరు సంఘ ప్రధాన కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్‌బీఐ వరంగల్ రీజియన్ డీఎం గన్‌శ్యాం సోలంకి

కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు సస్పెన్షన్‌కు రంగం సిద్ధం

నేడో, రేపో అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనున్న ఇన్‌చార్జి వీసీ

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబును తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. వర్సిటీలోని 229 సర్వే నంబర్‌లో అశోక్‌బాబుతో పాటు మరికొందరు అక్రమంగా ఇళ్లు నిర్మించడమే కాకుండా కబ్జాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇటీవల సర్వే చేసిన విషయం తెలిసిందే. సర్వేల ఆధారంగా భూకబ్జాలపై స్పష్టత రావడంతో ప్రభుత్వానికి నివేదిక అందించారు. అధికారుల సర్వే రిపోర్టు ఆధారంగా ఏఆర్ అశోక్‌బాబుపై త్వరలోనే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. వర్సిటీ భూముల కబ్జాపై ఇప్పటికే సీరియస్‌గా ఉన్న ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ అశోక్‌బాబును తొలగించనున్నట్లు, నేడో, రేపో అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పరకాల, సెప్టెంబర్ 19 : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద శ్రీకాంత్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. అసలు విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొచ్చు కల్యాణ్, మడికొండ ప్రశాంత్, హేమంత్, ఈశ్వర్, ప్రవళిక, ప్రేమ్, సందీప్, శిరీష పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

ఐనవోలు, సెప్టెంబర్ 19 : హనుమకొండకు చెందిన సిద్ధేశ్వరశర్మ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని 1వ, 2వ తరగతి 36 మంది విద్యార్థులకు పలకలు, 3వ తరగతికి చెందిన 25 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు సిద్ధేశ్వరశర్మకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, విద్యావారధి అధ్యక్షుడు భీమళ్ల సారయ్య, లక్ష్మి, విజయ, రేవతి, భువన్‌కుమార్ ఉన్నారు.

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న దాత, ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy/M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: 7337222096.

NTW-000

CHANGE OF NAME

★I, **MOHAMMED KHAJA SHAMSHUDDIN GULRAIZ** S/o **MD. KHAJA MOINUDDIN,** R/o. H.No. 7-7-131, Ujilibase, Hanamkonda, Warangal-506011, T.S. India, I have changed my name to **MOHAMMED KHAJA SHAMSUDDIN** and solemnly declare.

NTW-000

CHANGE OF NAME

I, **SAMBALAXMI M.** (Old Name) R/o H.No. 31-03-2047/A, TNGO's Colony, Phase-2, Road No.2, Hanamkonda City & Dist. TS., have changed my name as **DARA SARITHA** W/o **Late DARA BALARAJU** (New Name). For all my future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

సెలవుల్లో వ్యవసాయాధికారి

రైతుల సమస్యలను పట్టించుకోని ఏఈవోలు

ఆత్మకూరు, సెప్టెంబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణం మాఫీ చేశామని చెబుతున్నా, ఇప్పటి వరకు కొందరికి మాఫీ కాకపోవడంతో వివిధ గ్రామాల రైతులు వ్యవసాయాధికారి వద్దకు వస్తే, సారు సెలవుల్లో ఉన్నాడని వ్యవసాయ విస్తరణాధికారులు చెబుతున్నారు. రైతుల వేదికల వద్ద వ్యవసాయ విస్తరణాధికారులు అందుబాటులో ఉండక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యల పట్టించుకునే వారే కరువయ్యారు. వ్యవసాయాధికారి సెలవులో ఉంటే, మరొక వ్యవసాయాధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించక పోవడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని రైతులు కలెక్టర్‌ను కోరుతున్నారు.

పెద్దాపురంలో తాళం వేసిన రైతు వేదిక

ఎంపీడీవో కార్యాలయంలో ప్రమాదకరంగా చెట్లు

ఆత్మకూరు, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఒక చెట్టు వంగి కార్యాలయం గోడకు అనుకొని ప్రమాదకరంగా ఉంది. కార్యాలయం ఆవరణంలోనే అంగన్‌వాడీ కేంద్రం నడుస్తోంది. అంగన్‌వాడీ కేంద్రం కిటికీలో చెట్టు మొలిచింది. గాలి దుమారం వచ్చినప్పుడు ఆ చెట్టు వల్ల ఇబ్బందికరంగా ఉంటున్నదని అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ చెట్లను తొలగించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

కిటికీలో మొలిచిన పెద్ద వృక్షం

పీహెచ్‌డీల నోటిఫికేషన్ విడుదల చేయాలి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : కాకతీయ విశ్వవిద్యాలయంలో 2024-25 సంవత్సరానికి సవరించిన నిబంధనల మేరకు పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్‌ను ఫ్యాకల్టీల వారీగా విడుదల చేయాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఖాళీలకనుగుణంగా జనవరి, జూలై నెలల్లో దరఖాస్తులు కోరనునట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.kakatiya.ac.in లో చూడాలని కోరారు.

బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా రాధిక

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : కేయూ క్యాంపస్ కాలేజీ నూతనంగా బయోటెక్నాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం సెల్‌కు ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఆ విభాగ ఒప్పంద అధ్యాపకురాలు రాధికను నియమిస్తూ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఈసం నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. రాధిక రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం ఆమె సమ్మక్క, సారలమ్మ మహిళా వసతి గృహ సంయుక్త సంచాలకులుగా ఉన్నారు.

రాధిక

'మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది'

ఆత్మకూరు, సెప్టెంబర్ 19 : మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరులోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో హ్యాండ్ వాష్ ప్రాక్టీస్, పోషణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు కేయూ విద్యార్థి సాత్విక

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 19 : కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ ఫైనలియర్ విద్యార్థి ల్యాదళ్ల సాత్విక ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో అక్టోబర్ 3 నుంచి 4 మధ్య వరల్డ్ రీసెర్చ్ ఫోరం నిర్వహించే సదస్సులో 'ఆన్ ఇంప్రూవ్డ్ ర్యాండమ్ ఫారెస్ట్ అల్గరిథమ్ ఫర్ ఫీటల్ హెల్త్ క్లాసిఫికేషన్' అనే అంశంపై పరిశోధనా పత్ర సమర్పణకు అవకాశం వచ్చింది. దీనికి సంబంధించిన ఇన్విటేషన్ వరల్డ్ రీసెర్చ్ ఫోరం ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెక్రటరీ ఫ్రాంక్ హోవర్డ్ నుంచి సాత్వికకు అందినట్లు ప్రిన్సిపాల్ కే భిక్షాలు తెలిపారు.

సాత్విక

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

ఎల్కతుర్తి, సెప్టె